క్లుప్తంగా

రూ.50 వేల విరాళం



రూ.50 వేల చెక్కును అందజేస్తున్న రామరాజు

పాతపట్నం: మండలంలోని రొంపివలసలో నిర్మాణం జరుగుతున్న హరేరామ కల్యాణ మండపానికి పాతపట్నంకు చెందిన రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పారిశెల్లి రామరాజు రూ.50వేల విరాళాన్ని బుధవారం గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు. మాజీ సర్పంచ్ తులగాపు తిరుపతిరావు, గణపతి నీలకంఠం, ఎ.మురళి, పి.రామారావు, పడాల తిరుపతిరావు, దారపు గోవిందరావు, అంపోలు మన్మధరావు, కోరాడ రాము పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సర్వేయర్ల దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న మండల సర్వేయర్ రామకృష్ణ

సారవకోట: మండల కేంద్రంలో జాతీయ సర్వేయర్ల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సర్వేయర్ రామకృష్ణ ఆధ్వర్యంలో సచివాలయ సర్వేయర్లు కేక్ కట్ చేసుకుని ఒకొరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. సచివాలయ సర్వేయర్లు విధి నిర్వహణలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు, బాధ్యతల గూర్చి రామకృష్ణ వివరించారు. సర్వేయర్ల సంఘం మండల కో ఆర్డినేటర్ ఆర్.పాపారావు, రాష్ట్ర కోఆర్డినేటర్ ఎల్.లోకేష్ పాల్గొన్నారు.

స్వపక్షంతోనే పోరాడాల్సి వస్తోంది

- టీడీపీలో ధన బలం, ప్రజా బలం మధ్య యుద్ధం
- మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ



కొత్తూరు: పాతపట్నం నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విషయంలో ధనబలం, ప్రజాబలం మధ్య యుద్ధం జరుగుతుందని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ అన్నారు. మండలంలోని మాతల గ్రామంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. పాతపట్నం టీడీపీ టికెట్ మార్పు విషయంలో చంద్రబాబును ఇటీవల ఎంపీ రామ్మోహన్‌నాయుడు కలిసి వెళ్లి కలవడం జరిగిందన్నారు. ప్రస్తుతం నియోజకవర్గం పరిస్థితిపై ఫిర్యాదు చేశానన్నారు. టికెట్ విషయంలో రెండు రోజులు సమయం కావాలని చంద్రబాబు అడిగారన్నారు. అయితే కలమట కుటుంబం భవిష్యత్ ప్రణాళిక కోసం ఈ నెల 12 తేదీన పాతపట్నంలో నియోజవర్గం స్థాయిలో తన అనుచరులతోపాటు టీడీపీ అభిమానులతో భారీ బహిరంగ సభ, ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వపక్షంతోనే పోరాడాల్సిన దుస్థితి పార్టీలో నెలకొందన్నారు. కలమట కుటుంబాన్ని టీడీపీలో తొక్కిపెట్టడానికి జిల్లా నాయకులు కొంతమంది కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

సారా బాటిళ్లు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న బాటిళ్లతో ఎస్‌ఐ శ్రావణి, సిబ్బంది

కొత్తూరు: మండలంలోని సిరుసువాడకు చెందిన బూరాడ నాగమణి సారా అమ్ముతుండగా సెబ్ పోలీసులకు పట్టుబడ్డారు. సెబ్ ఎస్‌ఐ కె.శ్రావణి సిబ్బందితో కలిసి బుధవారం సిరువాడ గ్రామంలో తనిఖీలు నిర్వహిస్తుండగా నాగమణి తన పాన్‌షాపులో ఒడిశాకు చెందిన నాటు సారాను బోటల్స్‌లో నింపి డ్రింక్‌లు మాదిరిగా విక్రయిస్తున్నట్లు గమనించారు. షాపు వెనుక ఉన్న 41 సారాబాటిళ్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ చెప్పారు.

సత్కారం

సరుబుజ్జిలి: కామేశ్వరమ్మ జ్యోతిష్యాలయం వ్యవస్థాపకుడు, కొండవలస గ్రామానికి చెందిన మావుడూరి సుబ్రహ్మణ్యశర్మ గణకానంద నూతన పంచాంగాన్ని రచించారు. ఈ సందర్భంగా ఆయనకు బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు, వేదపండితులు, ప్రజలంతా కలిసి రొట్టవలస వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఘనంగా సత్కరించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పాతపట్నం: పాతపట్నం ఆల్‌ఆంధ్రరోడ్డు సమీపంలోని షిర్డీ గిరిపై ఉన్న షిర్డీ సాయిబాబా మందిరంలో ఉగాది వసంతోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు బుధవారం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పాతపట్నం నగరంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చారు. మందిరం నిర్వాహకులు తారకేశ్వరరావు, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఆమదాలవలస: మెట్టక్కివలసలో ప్రచారం నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



పాతపట్నం: పాశీగంగుపేటలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: కట్యాచార్యులపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చిరంజీవినాగ్



నరసన్నపేట: కుద్దాంలో ప్రచారం చేస్తున్న పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ

కూటమికి గుణపాఠం తప్పదు

- 99 శాతం హామీలు నెరవేర్చిన నాయకుడు సీఎం జగన్
- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి

విశ్వత నీయత లేని కూటమికి ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస పట్టణంలోని మెట్టక్కివలసలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మాట తప్పని, మడం తిప్పని నాయకుడు జగన్ మోహన్‌రెడ్డి అని అన్నారు. 99శాతం వాగ్దానాలను నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ప్రజాసంక్షేమమే వైఎస్సార్‌సీపీ అజెండా అని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పాతపట్నం మండలంలోని పాశీగంగుపేటలో, కొత్తూరు మండలంలోని ఆకులతంపర, ఆకులతంపర కాలనీ, సోమరాజపురం, శోభనాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వానికి మద్దతివ్వాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ కోరారు. పోలాకి మండలంలోని గాతలవలస పంచాయతీ పరిధిలోని గాతలవలస, కమ్మరిపేట, దువ్వలస, బసివలస, గోదాయివలస గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీగా పేరాడ తిలక్, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. నరసన్నపేట మండలంలోని చిక్కాలవలస, కుద్దాం, మామిడివలస, సుందరాపురం గ్రామాల్లో పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బూర్జ మండలంలోని తోటవాడ, అన్నంపేట, అయ్యవారిపేట, నీలాదేవిపురం, పీ.ఎల్ దేవిపేట, ఏ.పీ పేట, ఉప్పినివలస, సింగన్నపాలెం, ఓ.వి.పేటలో శ్రీకాకుళం వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ సోదరుడు రమేష్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆమదాలవలస మండలంలోని హనుమంతుపురం, కట్యాచార్యులపేట గ్రామా ల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ పర్య టించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే గా తమ్మినేని సీతారాంను, ఎంపీగా పేరాడ తిలక్ ను గెలిపించాలని కోరారు. హిరమండలం మేజర్ పంచాయతీ పరిధిలోని చిన్నకోరాడ వీధిలో ఎమ్మె ల్యే రెడ్డి శాంతి తనయుడు ఓం శ్రీకృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎల్.ఎన్.పేట మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, పార్టీ ముఖ్య నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతిని మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



పోలాకి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట: కుద్దాంలో కరపత్రాలు చూపుతున్న ఉపాధి వేతనదారులు



నరసన్నపేట: చిక్కాలవలసలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య



బూర్జ: తోటవాడలో మాజీ ఏఎంసీ చైర్మన్ గుమ్మడి రాంబాబును కలిసిన పేరాడ రమేష్



హిరమండలం: ప్రచారం చేస్తున్న ఓంశ్రీకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు



కొత్తూరు: సోమరాజపురంలో ఓటు వేయాలని మహిళలను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎల్.ఎన్.పేట: రావిచెంద్రిలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వలంటీర్ల రాజీనామా



పోలాకి: ఎంపీడీఓ కార్యాలయం వద్ద రాజీనామా పత్రాలతో బెలమర, పాలవలస వలంటీర్లు

సారవకోట: మండలంలోని బుడితి సచివాలయ పరిధిలోని ముగ్గురు వలంటీర్లు బుధవారం రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ రాంబాబు తెలిపారు. రాజీనామాలు లిఖితపూర్వకంగా ఇచ్చారని తెలిపారు.

పోలాకి: మండలంలోని పలు సచివాలయాలకు చెందిన గ్రామ వలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు చేశారు. బెలమర, మబగాం, గాతలవలస, ఉర్జాం తదితర సచివాలయాలకు చెందిన వలంటీర్లు ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లి ఎంపీడీఓ ఉషశ్రీకి తమ రాజీనామాలు అందజేశారు.

కొత్తూరు: మండలంలోని 49 మంది గ్రామ వలంటీర్‌లు తమ విధులకు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. మాతల సచివాలయం నుంచి 14 మంది, సిరుసువాడలో 11 మంది, కడుములో 17మంది, ఓండ్రుజోలలో ఏడుగురు రాజీనామా చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కలమట రమేష్‌బాబు, పార్టీ ప్రచార కార్యదర్శి పంకజదాస్, సంజీవరావు, గిరి నారాయణరావు పాల్గొన్నారు.

పాతపట్నం: మండలంలోని గంగువాడ గ్రామ సచివాలయం పరిధిలో పనిచేస్తున్న 18 మంది వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ సెక్రటరీలు రాజేష్, సంధ్యారాణికి అందజేశారు. గంగువాడ పంచాయతీ పరిధిలో గంగువాడ, కన్నయ్యపేట, జేసీపేట, బి.గోపాలపురం, కొండాలపేట, పేడూరు, మెట్టుపేట, గొల్లపేట గ్రామాలకు చెందిన 18 మంది వలంటీర్లు రాజీనామా చేశారు.

ఆమదాలవలస రూరల్: మండలంలో చింతలపేట గ్రామ సచివాలయాల పరిధిలో ఉన్న ఐదుగురు గ్రామ వలంటీర్లు రాజీనామా చేశారు. తమ రాజీనామాలను పంచాయతీ కార్యదర్శి పూర్ణిమకు అందజేశారు.

మెళియాపుట్టి: మండలంలోని పెద్ద పద్మాపురం గ్రామానికి చెందిన ముగ్గురు వలంటీర్లు తమ విధులకు రాజీనామా చేశారు. పంచాయతీ కార్యదర్శికి రాజీనామా పత్రాలు అందించారు.

జలుమూరు: మండల పరిధిలోని అల్లాడలో 12 మంది, పాగోడులో ఎనిమిది మంది, పెద్ద దూగాంలో ఆరుగురు వలంటీర్లు రాజీనామా చేశారు. ఆయా పంచాయతీ కార్యదర్శులకు రాజీనామా లేఖలు అందజేశారు. ఆయా పంచాయతీ వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.శ్యామలరావు, తర్ర మాధవి, మూకళ్ల సత్యం, దామ మన్మధరావు పాల్గొన్నారు.

హిరమండలం: మండలంలోని కిట్టలపాడు సచివాలయానికి చెందిన ఏడుగురు వలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శికి అందజేశారు.



మెళియాపుట్టి: రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు



హిరమండలం: రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు



పాతపట్నం: గంగువాడలో రాజీనామా పత్రాలను చూపిస్తున్న వలంటీర్లు



జలుమూరు: రాజీనామా పత్రాలతో పాగోడు వలంటీర్లు



కొత్తూరు: రాజీనామా పత్రాలను అందజేస్తున్న కడుము వలంటీర్లు



ఆమదాలవలస రూరల్: రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు

రెండు పుటలా ఉపాధి పనులు

మెళియాపుట్టి: రెండు పూటలా ఉపాధి పనులు చేయాలని ఏపీఓ రవి అన్నారు. మండల కేంద్రంలోని ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో బుధవారం సమీక్షించారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో చేయడానికి సరిపడే పనులు గుర్తించాలన్నారు. పని ప్రదేశంలో నీడ కల్పించాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులను అందుబాటులో ఉంచాలన్నారు. డ్వామా పీడీ చిట్టిరాజు గూగుల్ మీట్ ద్వారా సిబ్బందికి పలు సూచనలను అందించారు. ఈసీ ఆదినారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

కొత్తూరు: ఉపాధి వేతనదారులు సమయపాలన పాటించాలని ఎంపీడీఓ త్రివిక్రమ్‌రావు అన్నారు. మండలంలోని గూనభద్ర, ఎన్‌కేపురం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను బుధవారం పరిశీలించారు. పనుల్లో నాణ్యత ఉండాలన్నారు. మేట్లు తప్పుడు మస్తలు నమోదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

జీఆర్పీ స్టేషన్ తనిఖీ



సిబ్బందికి సూచనలిస్తున్న జీఆర్పీ డీఎస్పీ మోహన్‌రావు

ఆమదాలవలస: శ్రీకాకుళం రోడ్ (ఆమదాలవలస) రైల్వే స్టేషన్‌లో గల జీఆర్పీ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా జీఆర్పీ డీఎస్పీ బి.మోహన్‌రావు బుధవారం సందర్శించారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎస్పీ రాహుల్‌దేవ్ సింగ్ ఆదేశాల మేరకు రైళ్లల్లో తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. అక్రమంగా గంజాయి, మద్యం, డబ్బు, బంగారం, వెండి ఇతర వస్తువులు తరలిస్తే వాటిని స్వాధీనపర్చుకుని కేసులు నమోదు చేయాలన్నారు. వీటిపైన ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేయడమైందన్నారు. సీఐ వెంకటరావు, పలాస జీఆర్పీ ఎస్ఐ సరిఫ్, మధుసూదనరావు, శ్రీకాకుళం రోడ్ జీఆర్పీ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు



సరుబుజ్జిలి: బురిడివలసలో ఏర్పాటు చేసిన చలివేంద్రం

సరుబుజ్జిలి: షళంత్రి పంచాయతీ పరిధిలోని బురిడివలసలో యువత ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని గ్రామ యువత కోరారు. వేసవి కాలం ముగిసేంతవరకు ప్రతీ రోజు మజ్జిగ, తాగునీరు ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.

మెళియాపుట్టి: ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయమని పెద్దపద్మాపురం గ్రామస్తులు అన్నారు. గ్రామంలో బైపోతు సత్యం అధ్వర్యంలో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. అలాగే వైఎస్సార్ కూడలి వద్ద కార్యదర్శి అప్పారావు అధ్వర్యంలో మరో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామస్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. మానవతా దృక్పథంతో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం సంతోషకరమని కార్యదర్శి అన్నారు.

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వద్దు



రాపాక సెంటర్‌లో ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బందికి సూచనలిస్తున్న కలెక్టర్ మనజీర్ జిలానీ

పొందూరు: సార్వత్రిక ఎన్నికల విధుల్లో అధికారులు నిర్లక్ష్యంగా ఉండవద్దని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోనూ, మండలంలోని పలు ప్రాంతాల్లోనూ ఫ్లెయింగ్ స్క్వాడ్ సిబ్బందికి బుధవారం దిశానిర్దేశం చేశారు. ఎన్నికలను జీరో వయోలెన్స్, నో రీపోల్‌గా నిర్వహించాలని తహసీల్దార్ ఎం.పాల్‌కిరణ్‌కు, ఎస్ఐ వై.రవికి సూచించారు. రాపాకలో చెక్ పోస్టును పరిశీలించారు. అనుమానం వచ్చిన వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అనంతరం రాపాక పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో తాగునీటి సమస్యపై పలుమార్లు జిల్లా అధికారులకు ఫిర్యాదులు రావడంతో పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు తాగునీటి సమస్య రాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎంఈఓ రాజారావుకు ఆదేశించారు. ఎంపీడీఓ సీహెచ్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో టీడీపీ నాయకుల చేరిక





బాదంనాయుడుకి, పంగ భూషణరావుకు పార్టీ కండువాలు వేస్తున్న కృష్ణచైతన్య

నరసన్నపేట: మండలంలోని సుందరాపురానికి చెందిన టీడీపీ నాయకుడు మెండ సుదర్శనరావు (బాదంనాయుడు), పంగ భూషణరావు, సడగాన నందేసు బుధవారం వైఎస్సార్‌సీపీ చేరారు. వీరికి పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. గత పంచాయతీ ఎన్నికల్లో బాదంనాయుడు సర్పంచ్‌గా (టీడీపీ మద్దతుదారు) పోటీ చేశారు. వీరి చేరికతో సుందరాపురంలో వైఎస్సార్‌సీపీ మరింత పటిష్టమైందని కృష్ణచైతన్య అన్నారు. ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, సర్పంచ్ సడగాన గాయిత్రి, ఉపసర్పంచ్ సడగాన సింహాచలం, పార్టీ నాయకులు చలపతి, ముద్దాడ గణపతి, సడగాన సింహాచలం, మొయ్యి లక్ష్మునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

హిరమండలం: మండలంలోని సవర చొర్లంగి, చిన్నకోరాడ ప్రాథమిక పాఠశాలల్లో బుధవారం వార్షిక వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విద్యార్థుల ప్రగతిని వివరించారు. తల్లిదండ్రుల సహకారంతో ఉత్తమ విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఇదే మాదిరిగా సహాయం అందించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఎంఈఓ కె.రాంబాబు, ఉపాధ్యాయులు మాధవరావు, గ్రామపెద్దలు, పాఠశాల యాజమాన్య కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.